క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక

రఘునాథపాలెం: మండలంలోని కోయచలక గ్రామంలో పలు కుటుంబాలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరాయి. రెగులచలక మాజీ సర్పంచ్ యండపల్లి సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాధంశెట్టి హన్మంతరావు, కోయచలక ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణచందర్‌రావు తదితరుల ఆధ్వర్యాన వివిధ పార్టీ నుంచి 15 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు చెరుకూరి సీతారాములు, చెరుకూరి ముత్తయ్య, అమరం అప్పారావు, మాధంశెట్టి సీతారాములు, మడుపు రామాచారి, పుల్లయ్య, మాదాసు వెంకటేశ్వర్లు, బలుసుపాటి ఏసయ్య, తదితరులు పాల్గొన్నారు.

బకాయి చెల్లించిన డీసీఎంఎస్ చైర్మన్

ఖమ్మంవ్యవసాయం: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) నుంచి తీసుకున్న రుణ బకాయిని జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ(డీసీఎంఎస్) చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు చెల్లించినట్లు సీఈఓ అబిద్ ఉర్ రెహమాన్ శుక్రవారం తెలిపారు. ఆయన 2018లో డీసీసీబీ ప్రధాన కార్యాలయం నుంచి రూ. 27లక్షలు రుణం తీసుకున్నారు. ఈక్రమంలో రుణం సక్రమంగా చెల్లించకపోవడంతో నోటీసులు ఇచ్చిన బ్యాంకు అధికారులు ఈ నెల 17వ తేదీన ఖమ్మంలోని కవిరాజ్‌నగర్ ఆయన ఇంటిలో ఉన్న కారును సీజ్ చేశారు. దీంతో 18న బకాయి మొత్తాన్ని చెల్లించి కారును విడిపించుకున్నట్లు సీఈఓ తెలిపారు.

స్వేరోస్ నెట్‌వర్క్ జిల్లా అధ్యక్షుడిగా 'గద్దల'

రఘునాథపాలెం: స్వేరోస్ నెట్‌వర్క్ జిల్లా అధ్యక్షుడిగా రఘునాథపాలెంకు చెందిన గద్దల నాగరాజు నియమితులయ్యారు. శుక్రవారం జిల్లా బీసీ జేఏసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు చిలకబత్తిని వీరన్న ఈ నియామక పత్రాన్ని నాగరాజుకు అందించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం అనే లక్ష్యంతో స్వేరోస్ నెట్‌వర్క్ ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్వేరోస్ సీనియర్ నాయకులు ఎం.వెంకన్న, కె.నాగేశ్వరరావు, డి.ముత్తులింగం, ఉదయ్, స్వేరోస్ జిల్లా నాయకులు శ్రీకాంత్, భాస్కర్, సుధీర్, అశోక్, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మంరూరల్: మండలంలోని కోదాడ క్రాస్‌రోడ్‌లో గల గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఝాన్సీరాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టాటిస్టిక్స్, ఎకనామిక్స్, జువాలజీ, ఫిజిక్స్(పార్ట్‌టైమ్) బోధించుటకు సంబంధిత కోర్సుల్లో పీజీ పూర్తయిన వారు అర్హులని తెలిపారు. నీట్, సెట్, పీహెచ్‌డీ అర్హత ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, శనివారం ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని టీఎస్‌డబ్ల్యూలో జరిగే ఇంటర్వ్యూకు విద్యార్హత ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు.

'ఎస్‌బీఐటీ' ప్రభంజనం

ఖమ్మం సహకారనగర్: ఇటీవల విడుదలైన పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం ఫలితాల్లో తమ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఎస్‌బీఐటీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 10 మంది విద్యార్థులు 10/10 జీపీఏ, 15 మంది 9/10 జీపీఏ సాధించి సత్తా చాటారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి.ధాత్రి, అకాడమిక్ డైరెక్టర్లు గంధం శ్రీనివాసరావు, ఏవీవీ శివ ప్రసాద్, జి.ప్రవీణ్ కుమార్, జె.రవీంద్రబాబు, ఎన్.శ్రీనివాసరావు, జహీరుద్దీన్, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ అమిత్ బిందాజ్ తదితరులు పాల్గొన్నారు.

దళితులు సంఘటితంగా పోరాడాలి

కామేపల్లి: రాజ్యాంగంలో దళితుల కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కులకై దళితులంతా ఏకమై సంఘటితంగా పోరాడాలని చిప్పలపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దొడ్డిగర్ల సుందరం నివాసంలో నిర్వహించిన మండల స్థాయి దళితులు ఐక్యవేదిక సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితుల ఐక్యతతో సమాజంలో రాజకీయంగా ఎదగాలని, ప్రభుత్వం నుంచి దళితులకు దక్కాల్సిన హక్కులను పొందేందుకు పోరాడాలన్నారు. పాలెం నాగేశ్వరరావు, ఆదూరి ప్రసాద్, మానుకొండ ఆనందరావు, ధారా సుందర్‌రావు, కేసగాని ప్రసాద్, శీలపాక శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	గుంటూరు కారం
వినోద	సైంధవ్
సాయిరాం	నా సామిరంగ, గుంటూరు కారం
ఆదిత్య	సలార్
శ్రీనివాస	హనుమాన్
సుందర్	హనుమాన్

\- ఖమ్మంగాంధీచౌక్

శిథిలం.. సమస్యలు పదిలం!



శిథిలావస్థకు చేరిన వీవీపాలెం హాస్టల్ భవన సముదాయం

పాత'బడి'న వీవీపాలెం బీసీ హాస్టల్ సముదాయం

- ఊడిపడుతున్న శ్లాబు పెచ్చులు
- వానొస్తే గదులన్నీ జలమయం
- ప్రత్యామ్నాయంగా మారిన రైతువేదిక
- అనుక్షణం భయం భయంగా గడుపుతున్న విద్యార్థులు
- చోద్యం చూస్తున్న అధికారులు, పాలకులు

ఇదొక బీసీ హాస్టల్ సముదాయం. సుమారు 50 ఏళ్ల క్రితం నిర్మించిన ఆ భవనం నేడు శిథిలావస్థకు చేరుకుంది. అయినా ఆ హాస్టల్‌ను నేటికీ వినియోగిస్తుండడంతో అందులో ఉండే విద్యార్థులు క్షణం..క్షణం.. భయంతో కాలం వెల్లదీయాల్సి వస్తోంది. లీకవుతున్న శ్లాబు, ఊడుతున్న పెచ్చులు, గుంతలు పడ్డ ఫ్లోరింగ్, ఊడిపోయిన తలుపులు, కిటికీల రెక్కలు ఇలా ఆ భవన సముదాయాన్ని చూస్తే ఓ పాడుబడ్డ భవనంలా దర్శనమిస్తుంది. ఎప్పుడు కూలుతుందోనని తెలియని పరిస్థితి నెలకొన్న అటు అధికారులు కానీ ఇటు పాలకులు కానీ పట్టించుకోకపోవడం గమనార్హం. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో కలెక్టరేట్‌కు ఎదురుగా వీవీపాలెంలో ఉన్న బీసీ హాస్టల్ సముదాయంపై 'సాక్షి' ప్రత్యేక కథనం..

రఘునాథపాలెం: మండలంలోని వీవీపాలెంలోని బీసీ హాస్టల్ సముదాయాన్ని 1976 సంవత్సరంలో నిర్మించారు. కాగా నేడు అది శిథిలావస్థలకు చేరుకుంది. దీంతో ఆ హాస్టల్‌లో ఉంటూ పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు మాత్రం అనుక్షణం భయంతో చదువులు సాగిస్తున్నారు. ఈ భవన సముదాయంతో పాటు తర్వాత అదనంగా నిర్మించిన రెండు, మూడు గదులతో హాస్టల్‌ను కొనసాగిస్తుండగా.. ప్రాథమిక,

వానొస్తే రైతువేదికే దిక్కు..

శిథిలావస్థకు బీసీ హాస్టల్ సముదాయం చేరడంతో గత విద్యా సంవత్సరం ప్రారంభంలో వర్షాలకు గదులన్నీ నీటితో నిండిపోయాయి. దీంతో భవనంలో ఉండే అవకాశం లేక హాస్టల్‌కు ఎదురుగా ఉన్న రైతు వేదికలో ఆశ్రయం పొందినట్లు కొంతమంది విద్యార్థులు తెలిపారు.



పెచ్చులు ఊడి పడుతున్న శ్లాబు



ఒరిగిన హాస్టల్ ప్రహరీ

ప్రాథమికోన్నత పాఠశాలల్లో చదువుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చి ఈ హాస్టల్‌లో ఉంటున్నారు. ఓ వైపు పురాతన భవనాలను తొలిగించాలని ప్రభుత్వం, అధికారులు పదే పదే చెబుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. ఇటీవల నగరం నడి బొడ్డున జిల్లా గ్రంథాలయ భవనం కుప్పకూలిన విషయం విదితమే. అయినా ఇటువంటి శిథిలావస్థ భవనాలపై అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా.. విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పుడు ఏం జరుగుతుందోనని అనుక్షణం భయపడుతున్నారు.

ఒక్కో విద్యార్థికి రూ.1.25 లక్షలు..

ఒక వైపు ప్రభుత్వం,అధికారులు పేద విద్యార్థులకు గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో నెలకొల్పుతున్నాం. ఒక్కో విద్యార్థికి చదువు, వసతి కోసం ఏడాదికి రూ.1.25లక్షల వరకు ఖర్చు చేస్తున్నామని చెబుతున్నారు. అంత వరకు బాగానే ఉన్నా.. ఎప్పుడో పురాతనం నుంచి కొనసాగుతున్న బీసీ హాస్టల్‌పై చిన్నచూపు ఎలా అని విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. గత కొన్నేళ్లుగా శిథిలమైన గదుల్లోనే హాస్టల్ కొనసాగిస్తున్నారు. గత ఏడాది క్రితం ఇంజనీరింగ్ అధికారులు నూతన భవన సముదాయం నిర్మాణానికి నిధులు వచ్చాయని అంచనాలు సైతం తయారు చేశారని, తర్వాత వాటి నిర్మాణం మాత్రం పట్టించుకోలేదని విద్యార్థులు, తల్లిదండ్రులు చెబుతున్నారు.

పేరుకే 10 గదుల భవనం..

బీసీ హాస్టల్‌ను 10 గదులతో నిర్మాణం చేపట్టినా వాటిలో ఒకటి రెండు మాత్రమే ఉపయోగకరంగా ఉన్నాయి. మిగిలినవన్నీ ఏ క్షణాన కూలుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. హాస్టల్‌కు నిర్మించిన ప్రహరీ సైతం ఒక వైపు ఒరిగి ప్రమాదకరంగా ఉంది. లీకవుతున్న శ్లాబు, ఊడుతున్న శ్లాబు పెచ్చులు, గుంతలు పడిన ఫ్లోరింగ్, ఊడిపోయిన తలుపులు, కిటికీల తలుపులను చూస్తుంటే పాడుబడ్డ భవనంలా దర్శనమిస్తోంది. కుప్పకూలి ఏదైనా ప్రమాదం జరగక ముందే అధికారులు, పాలకులు మేల్కొని ఇలాంటి హాస్టళ్ల భవనాలను కూల్చివేసి నూతన భవనాలను నిర్మించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

నూతన భవనం నిర్మించాలి..



భవనం శిథిలమై ప్రమాదకరంగా ఉంది. నూతన భవనం నిర్మాణం చేపడితే బాగుంటుంది. ఎక్కడో భవనం కూలిందని వార్త తెలియగానే ఒకటి, రెండు రోజుల నుంచి తాము భయం భయంగానే గడుపుతున్నాం. అధికారులు, ప్రభుత్వం తమ బాధలను గుర్తించి పక్కా భవన సముదాయం నిర్మాణం చేపట్టాలి.

\- డి.రాజేశ్, హాస్టల్ విద్యార్థి

పేరుకే హాస్టల్..



పేరుకే హాస్టల్ వసతిభవనంగా ఉంది. భవన సముదాయం శిథిలమవడంతో వర్షం వచ్చినప్పుడల్లా ఎప్పుడు కూలుతుందోనని భయపడాల్సి వస్తోంది. గత వర్షాలకు ఫ్లోర్ మొత్తం తడిచి ఇబ్బంది కలగడంతో ఎదురుగా ఉన్న రైతు వేదికలో తలదాచుకున్నాం. ప్రహరీ గోడ కూడా కూలేలా ఉంది. అధికారులు గుర్తించి తగు చర్యలు తీసుకోవాలి.

\- సీహెచ్. హరిశంకర్, హాస్టల్ విద్యార్థి

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంగాంధీచౌక్/ఖమ్మంఅర్బన్: నగరంలోని బురహాన్‌పురం 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఫీడర్ నిర్వహణ పనుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్-2 ఏఈ ఆపరేషన్స్ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బురహాన్‌పురం, మామిళ్లగూడెం, నరసింహస్వామి గుట్ట రోడ్, మయూరీసెంటర్, మజ్దూర్ కాలనీ ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందన్నారు. అదే విధంగా కమాన్‌బజార్ రామాలయం 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఎస్‌వీఎస్ టెంపుల్ ఫీడర్ లైన్ నిర్వహణ పనుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కమాన్‌బజార్, కస్బాబజార్, వల్లాలవారి వీధి, షాదీఖానా ఏరియా స్టేషన్ రోడ్, బొమ్మన సెంటర్, శాంతి లాడ్జ్, వినోద థియేటర్ ప్రాంతాల్లో కరెంట్ ఉండదని టౌన్-5 ఏఈ ఆపరేషన్స్ ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే నగరంలోని 15వ డివిజన్ అల్లీపురం విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా ఉదయం 8.30 నుంచి 10.30 వరకు కొత్తగూడెం ,అల్లీపురం, పుట్టకోట, రఘ్రుకోట, పులిపాటినగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ అశోక్ తెలిపారు.

అయోధ్య అక్షింతలు పంపిణీ

తిరుమలాయపాలెం: మండలంలోని ఏలువారిగూడెంలో అయోధ్య నుంచి తీసుకొచ్చిన అక్షింతలను శుక్రవారం గ్రామస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూజారి పమ్మి వీరాచారి ఆధ్వర్యాన గ్రామస్తులు మద్దికుంట్ల రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, వెంకటాచారి, ఎనగందుల మల్సూర్‌లు మేళతాళాలతో ఇంటింటికి తిరిగి అక్షింతలు అందజేశారు.



అక్షింతలతో గ్రామస్తులు

ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం..

ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

కామేపల్లి: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ పక్కాగా అమలు చేసి తీరుతుందని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. స్థానిక రైతువేదిక భవనంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద 44 మంది లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని, అందుకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ సునీత, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మి, సర్పంచ్ అర్జున్, సునీత, సులోచన, జాటోత్ జాయ్‌లూసీ, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ విజయభాస్కర రెడ్డి, ఏఓ తారాదేవితదితరులు పాల్గొన్నారు.


బాధ్యతాయుతంగా పని చేయాలి..

అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హెచ్చరించారు. మండలంలో పలు గ్రామాల్లో జరుగుతున్న బీటీ రోడ్డు, ఇతర అభివృద్ధి పనుల్లో నాణ్యత లేదని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధింత అధికారులను మందలించారు . జాస్తిపల్లి బీటీ రోడ్డు నాణ్యత పాటించకపోవడంతో రోడ్డు దెబ్బతిందని తెలపడంతో ఎమ్మెల్యే సంబంధిత పీఆర్ ఏఈ వాసును మందలించారు. అలాగే ముచ్చర్ల గ్రామంలో ముస్లిం ఆధ్వర్యాన నూతనంగా నిర్మించనున్న దర్గా నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం గోవింద్రాల బంజర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బోడేపూడి వీరప్రతాప్‌బాబు సతీమణి స్వర్ణకుమారి ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, నాయకులు రాంరెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, అప్పన పిచ్చయ్య, బోడేపూడి విఠల్‌రావు, సిరిపురపు రవి, షేక్ ఫత్తేమహ్మద్, షన్షుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఖమ్మం ఎంపీ టికెట్ బీసీలకు కేటాయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రామ్మూర్తి

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం ఎంపీ టికెట్ బీసీలకు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ.. జనాభాలో 50 శాతం కంటే పైగా ఉన్న బీసీలకు సరైన ప్రాతినిథ్యం లేదన్నారు. జిల్లాలో రెండు ఎమ్మెల్యే టికెట్లకు ఒక్క టికెట్ కూడా బీసీలకు ఇవ్వలేదని, అన్ని పార్టీలు బీసీలకు టికెట్ ఇచ్చినప్పుడే సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు రామ్మూర్తి, పుల్లయ్య, రామాచారి, రమణకుమార్, వేణు, చంద్రశేఖర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

లారీ స్వాధీనం, విడుదల

కూసుమంచి: కూసుమంచి నుంచి నేలకొండపల్లి వైపు వెళ్తున్న ఓ లారీలో పీడీఎస్ బియ్యం తీసుకెళ్తున్నారనే సమాచారంతో ఆర్ఐ రాములు అడ్డుకుని తహసీల్‌కు తరలించారు. అక్కడ తహసీల్దార్ సంపత్‌కుమార్ ఆధ్వర్యాన తనిఖీ చేయగా లారీలో నూకల బస్తాలు ఉన్నాయి. ఈ లోడ్‌ను కేసముద్రం నుంచి రాజేశ్వరపురంలోని మధుకాన్ షుగర్ ఫ్యాక్టరీకి అనుమతి తీసుకున్నాకే తరలిస్తున్నట్లు తేలడంతో వదిలిపెట్టారు.

యూనిఫాం అందజేత

ఖమ్మంరూరల్: మండలంలోని ఎంవెంకటాయపాలెం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం యూనిఫాం పంపిణీ చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా వారానికి రెండు రోజులు యూనిఫాం ధరించి వచ్చేందుకు దుస్తులు అందించినట్లు పాఠశాల హెచ్ఎం డీవీఎన్ ప్రసాద్ తెలిపారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి



ప్లకార్డులతో నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: పాలస్తీనాపై దాడులను వెంటనే ఆపాలని ఇన్సాఫ్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ సలాం అన్నారు. శుక్రవారం స్థానిక రేవతి సెంటర్‌లో పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు మస్జిదే వాహిదీయ ఆధ్వర్యాన ప్లకార్డులతో నిరసన తెలిపిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పెట్రోల్, గ్యాస్‌కు సంబంధించిన ముడి సరుకుల బావులను దోచుకునేందుకే అమెరికా అండతో ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడులు చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె.గౌస్, ఎస్‌కె.రసూల్, ఎండీ రెహమాన్, ఖాసీం పాషా, అష్రఫ్, ఎస్‌కె.మీరా, ఖాదర్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

టీపీటీఎఫ్ సభలు..

కూసుమంచి: ఫిబ్రవరి 11, 12 తేదీల్లో ఖమ్మంలో నిర్వహించే టీపీటీఎఫ్ రాష్ట్ర ద్వితీయ విద్యా, విజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లయ్య కోరారు. శుక్రవారం కూసుమంచిలో గోడ పత్రికలను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాంకోటి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేవేందర్, శంకర్, నాయకులు భాస్కర్, నర్సింహారావు, యాకయ్య, భద్రూ, జ్యోతి, స్వరూప, నాగేందర్, ఉపేందర్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

దంత వైద్యుల సదస్సును..

ఖమ్మం మామిళ్లగూడెం: ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఈ నెల 20, 21 తేదీల్లో ఖమ్మంలోని ఎస్ఆర్‌డీజీ స్కూల్‌లో నిర్వహించే 8వ తెలంగాణ రాష్ట్ర దంత వైద్యుల వార్షిక సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘ ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ కుతుంబాక శ్రీరామ్, కార్యదర్శి డాక్టర్ నాగుబండి కిరణ్‌కుమార్ కోరారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ఈ వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో డాక్టర్ సీహెచ్‌వీఆర్ నాగేశ్వరావు, డాక్టర్ పి.వెంకటేశ్వరావు, కిశోర్‌గౌడ్, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు ఆటల పోటీలు..

ఖమ్మం లీగల్: రిపబ్లిక్ డేను పురస్కరించుకుని ఖమ్మం బార్ అసోసియేషన్ క్రీడల కార్యదర్శి రావుల వెంకట్ ఆధ్వర్యాన శుక్రవారం ఆటల పోటీలు నిర్వహించారు. తొలుత మహిళా న్యాయవాదులకు కబడ్డీ పోటీలు నిర్వహించగా.. విన్నర్‌గా పసుమర్తి లలిత జట్టు, రన్నర్‌గా స్వర్ణ కుమారి జట్టులు నిలిచాయి. అలాగే పురుషుల విభాగంలో వాలీబాల్ విభాగంలో మొదటి విజేతగా మర్రి ప్రకాశ్ జట్టు, రెండో విజేతగా గద్దల దిలీప్ జట్టు గెలుపొందినట్లు ఆర్గనైజర్లు వెంకటనారాయణ, తన్నీరు పాపయ్య తెలిపారు.

శివాలయంలో దుకాణాల వేలం

కూసుమంచి: కూసుమంచి శివాలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని ఏర్పాటు చేయనున్న పలు దుకాణాల ఏర్పాటు నిమిత్తం శుక్రవారం వేలం పాటను నిర్వహించారు. ఈ వేలంలో లడ్డు, పులిహోర దుకాణాన్ని రూ.లక్షకు, బొంగుపేలాల దుకాణాన్ని రూ.42,500లకు పాటదారులు దక్కించుకున్నారు. దేవాదాయశాఖ ఖమ్మం డివిజన్ పరిశీలకురాలు సమత ఆధ్వర్యాన నిర్వహించిన ఈ వేలంలో ఆలయ చైర్మన్ కొక్కిరేణి వీరస్వామి, ఈఓ కాముని శ్రీకాంత్, అర్చకులు దేవులపల్లి శేషగిరిశర్మతో పాటు పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

నేలకొండపల్లి: ప్రతీ గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేయాలని ఖమ్మం డివిజనల్ పంచాయతీ అధికారి(డీఎల్‌పీఓ) పుల్లారావు సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయతీకి వచ్చే నిధులను బట్టి ఆ గ్రామంలో ఐదేళ్ల పాటు జరగనున్న అభివృద్ధి పనులకు కార్యాచరణను ప్రతీ పంచాయతీ కార్యదర్శులు రూపొందించాలని సూచించారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. అనంతరం కోనాయిగూడెం గ్రామంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె.జమలారెడ్డి, మండల పంచాయతీ అధికారి శివ, ఈజీఎస్ ఏపీఓ ఆర్.సునీత, ఈసీ శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎల్‌పీఓ పుల్లారావు

క్యాలెండర్లు ఆవిష్కరణ

విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం..



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న సంఘం ప్రతినిధులు

ఖమ్మంఅర్బన్: తెలంగాణ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్లను శుక్రవారం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అద్దంకి నాగేశ్వరరావు ఆధ్వర్యాన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధి, సభ్యుల సమస్యల పరిష్కారం కోసం సంఘం అన్ని వేళలా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెందోటి సోమేశ్వరచారి, చింతకాని మండల అధ్యక్షుడు పిన్నం బ్రహ్మాచారి, ప్రధాన కార్యదర్శి కాపర్తి బ్రహ్మాచారి, కోశాధికారి రామడుగు వెంకటాచారి, సహాయ కార్యదర్శి చిన్నోజు రవీంద్రచారి, ప్రచార కార్యదర్శి గంటల రమేశ్‌చారి, కార్యవర్గ సభ్యులు సోమ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బహుజన కార్మిక సంఘాల సమాఖ్య, బీఎఫ్‌టీయూ క్యాలెండర్లు..

ఖమ్మం మామిళ్లగూడెం: బహుజన కార్మిక సంఘాల సమాఖ్య, బీఎఫ్‌టీయూనూతన సంవత్సర క్యాలెండర్లను శుక్రవారం ఖమ్మంలోని జగ్జీవన్‌రామ్ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కిషన్ నాయక్, ప్రసాద్, రాము, రవి, వెంకట్, కార్మికులు పాల్గొన్నారు.

నేలకొండపల్లిలోనే పోస్టుమార్టమ్..


నేలకొండపల్లి: స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో శుక్రవారం ఎట్టకేలకు తొలి పోస్టుమార్టమ్ ప్రారంభించారు. గతంలో పోస్టుమార్టమ్ కోసం ఖమ్మం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి రావడంతో స్థానిక సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులను కలిసి విన్నవించగా.. ఆస్పత్రిలో పోస్టుమార్టమ్ కోసం వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఈమేరకు కూసుమంచి మండలంలోని లోక్యాతండాకు చెందిన వద్యా బాలా (70) గత నెల రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈమేరకు మృతదేహానికి వైద్యుడు వేణుమాధవ్ పోస్టుమార్టమ్ నిర్వహించారు. ఈనేపథ్యాన జిల్లా వైద్య విధాన పరిషత్ జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ బి.వెంకటేశ్వర్లు శుక్రవారం ఆస్పత్రిని సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట వైద్యాధికారులు కె.రాజేశ్, ఆర్.శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ ప్రారంభం..

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని బోనకల్ రోడ్ లక్ష్మీ గార్డెన్స్ పక్కన ఉన్న ఆదూరి గోపిరెడ్డి గ్రౌండ్‌లో శుక్రవారం ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. న్యూ లక్కీ ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ పేరుతో 50 రోజుల పాటు ఈ ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నట్లు మేనేజర్ సయ్యద్ రెహమత్ తెలిపారు. ప్రతీ రోజు సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ ఎగ్జిబిషన్ నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు.

విలన్ల పేర్లు మార్చాలని దిష్టిబొమ్మ దహనం

ఖమ్మంమయూరిసెంటర్: గుంటూరు కారం సినిమాలో విలన్ క్యారెక్టర్లకు పెట్టిన లెనిన్, మార్క్స్ పేర్లను మార్చాలని, సినిమా డైరెక్టర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని వామపక్ష ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఈమేరకు నగరంలో దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శులు ఇటికాల రామకృష్ణ, వి.వెంకటేశ్, తుడుం ప్రవీణ్, మస్తాన్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రాకృష్ణ, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్ సింగ్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి, పీఓడబ్ల్యూ, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శులు సీహెచ్.శిరోమణి, ఆజాద్, ప్రజా సంఘాల నాయకులు మాచర్ల భారతి, శ్రీకాంత్, సందీప్, మంగతాయి, కలావతి, శోభ, తాటి నిర్మల, పద్మ, రమణ, అమరావతి తదితరులు పాల్గొన్నారు.



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 | మధిర వీరబాబు - 98498 64638
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

ఎన్. శేషయ్య - 99121 99148
జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957